# మంచి తప్పు

వల్లీనాధ్ వేపా

'హల్లో! సుబ్బారావుగారేనా? చూడండి చిన్న దుర్వార్త. ధైర్యంగా వినండి ...'

'ఇప్పుడే నాకు ... హాస్పిటలు నుంచి కృష్ణ ఫోన్ చేసాడు. శాస్త్రిగారు లంచి టైములో హోటలుకు వెడుతున్నారట. ఇంతట్లో ఆయన రోడ్డు దాటుతుండగా కారు గుద్దిందట ... అది గాఢంగా తగిలింది. డాక్టరు 'ఔట్ ఆఫ్ డేంజరు' అని చెప్పలేదట ...'

నాకింక నవ్వాగింది కాదు. ఎంత గ్రాంథంగా కోసేస్తున్నానో. పాపం ఆసాంతం నిజమని నమ్మేసి గాభరా పడిపోతున్నాడు.

'ఒక్క నిమిషం' అని ఆయనతో చెప్పి మౌత్ పీస్ మూసేసి గట్టిగా నవ్వేసుకున్నాను. ఇంతట్లో ఆయనే పిలిచేడు 'ఏమండీ! ఏదో మనిద్దరం వెడదామా? నేను తిన్నగా మీ యింటికి వస్తాను ..' నాకు ఆశ్చర్యంతో నేను వాడా వెడితే అనుకున్నా ఉంచిన ట్లైలాగ వుతుంది!

వెంటనే నేను 'సారీ సర్! ఇప్పుడు నాకు ... అర్జంటు ... పని వుంది, సాయంత్రం కాని వీలవదు' అంటున్నాను. 'అయితే సరే లెండి, నేనిప్పుడే వెడుతున్నాను ... తెలుసా? అసలు డాక్టరేమన్నారు?'

నవ్వును పళ్లమధ్యే బిగపట్టి చెప్పేను వార్డు నెంబరు 42. ఆయనకు ప్రాణభయం లేదుట. కాని, బహుశా ఆయనకే జన్మలో సంతానం కలుగక పోవచ్చునట ... ... ...' మౌత్ పీస్ మూసేసి 'ఫటీలు' మని నవ్వేను. తరువాత ఆయనకు 'బై బై' చెప్పేసి మళ్లీ పడీపడీ నవ్వుకున్నా. పాపం! వెర్రి మానవుడు! ఇప్పుడున్న పళంగా ఫి ..., హాస్పిటలుకు పరుగెత్తాడు కాబోల్ను!

నాకు ముందునుంచీ తెలుసును, సుబ్బారావుకీ శాస్త్రి గారికీ చాలా దోస్తీ అని. శాస్త్రిగారి కాల్లో ముల్లు గుచ్చుకుందంటే మరుక్షణంలో చూడీవర్గారో 'ఎం'తీమస్ క్రాఫ్ట్' లతో సుబ్బారావక్కడ ప్రత్యక్షమయ్యాడన్న మాటే!

సుబ్బారావుకి కాస్త ఒళ్లు వెచ్చగా ఉందంటే, శాస్త్రి వెళ్లి అతని 'పల్సు' చూసి (ఆయనకేం రాకపోయినా!) ధైర్యం చెప్పవలసిందే!

సుబ్బారావేదేనా ఊరికి వెళ్లాలంటే శాస్త్రి గారు వెళ్ళి ముహూర్తం పెట్టి, నీతిబోధలు, వేదాంతం, ఇంత 'సైకాలజీ', బోధించి కంపార్టుమెంటులో వాళ్లందరికీ 'మా వాడికి కాస్త వొంట్లో బాగులేదు (!) ఎమైనా కావలిస్తే కాస్త తెచ్చిపెట్టండి' అని అప్పగింతలు పెట్ట సాగవలసిందే! వారి వయసుల్లో కూడా పెద్ద తేడా లేదు. ఒకరికి 22 ఏళ్లు, మరొకరికి 25 ఏళ్లు.

మరి ... శాస్త్రి గారికి ఏక్సిడెంటయిందంటే గాభరా పడరా! (అందులోనూ సంతాన యోగం పోయిందంటే)

తీరా అక్కడికి వెళ్లాక అసలు సంగతి తెలిసి చింతులు తొక్కుతాడు కాబోలును అసలే హాస్యన వర్గం ... ఏడుస్తోంది. ఈచీపరలో ఎంతేనా కోపం వస్తుంది. కొంపదీసి తిన్నగా ఇక్కడికే తయారవ్వడు గదా! అసలే కొంచెం కోపిష్టి మనిషి. ఇక్కడికి నానా రభసా చేసాడంటే ముందర నా ... అవుతుంది. పోనీ మళ్లీ టెలిఫోన్ చేసి నిజం చెప్పేస్తే? అంతే అదే మంచిది. తీరి కూర్చుని దెబ్బలాటలెందుకు తెచ్చుకోడం.

తక్షణం టెలిఫోన్ తీసి 'రింగ్' చేసేను వెంటనే సమాధానం వచ్చింది. సుబ్బారావు అప్పటికే ఆఫీసు వదిలేసాట్ట. ఇప్పుడిమిటి దారి? సరే, రోడ్డులో ... పెట్ట ... అనుకుంటే ఎలా. అతను మాత్రం ప్రేక్టికల్ జోక్'ను సరదాగా, లైట్ గా తీసుకోలేడా?

ఇలా వివిధ భావనలతో నిండిపోయింది మనస్సు. టైమునుకూడా అలాగే గడిచి పోయింది డ్రాయింగు రూము ... చూస్తూనే ఉన్నా. సుబ్బారావు వెంటనే ... ఏ నిమిషంలోనైనా ఊడిపడొచ్చు

ఉన్నట్టుండి బ్రహ్మాండమైన ... పాటు. ఉరుములు, మెరుపులు ... సుబ్బారావుకు అనవసరంగా కలిగించిన శ్రమ, బాధ కలిగించింది.

ఇంతట్లో 'కాలింగు బెల్లు' మ్రోగింది గుండె దడ దడలాడుతుండగా నే వెళ్ళి తలుపు తీసేను.

ఎదురుగుండా సుబ్బారావు! పక్కనే శాస్త్రిగారు! గుండె యింకా తీవ్రంగా కొట్టుకోడం మొదలెట్టింది. పాలిపోయిన ముఖంతో వాళ్ళని డ్రాయింగు రూములోకి తీసుకు వెళ్ళేను. చిరునవ్వు వలిగిద్దామని ఎంతగా ప్రయత్నించినా, విఫలమయ్యింది

సుబ్బారావు కూర్చోకుండానే 'చాలా థేంక్స్ సార్! మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియడంలేదు. ఇవాళ నా ప్రాణం కాపాడేరు' అన్నాడు నా చేతులు పట్టుకుంటూ.

నాకు కాళ్లూ చేతులూ వెల్లబడ్డాయి. మెత్తగా చివాట్లు పెట్టడం మొదలు పెట్టారన్న మాట.

నిర్లిప్తంగా అన్నా 'ఎవర్ని మెచ్చుకుంటున్నారు సార్' అని

(తరువాయి 28 వ పేజీ)

## అతిచౌకగా లభించే దుంప పంట

(10 వ పేజీ తరువాయి)

లను, ఇతర సేంద్రియపదార్థములను వేయవచ్చును. ఎకరానికి 60-65 మణుగుల పశువుల పెంటను విడిగా కాని, 12-20 మణుగుల కర్రల బూడిదతో కలిపి గాని వేయడం వలన మంచి ఫలితాలు వుంటాయి. స్వల్పముగా అమోనియం సల్ఫేటును వేయడంవలన మంచిఫలితాలు కలిగాయి. కలుపుతీసి, ఎరువు వేసిన తరువాత పైపైని మట్టిని త్రవ్వడం మంచిది. దీనివలన దుంపలు ఎక్కువగా సట్టి ఊరడానికి అవకాశం కలుగుతుంది. పుష్కలముగా వర్షాలు లేనిచోట నీటిపారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

అక్టోబరు ఆఖరు వారములో కాని, నవంబరు మొదటివారములో కాని కూర్కా దుంపలను త్రవ్వి తీయవచ్చును. ఆకులు పసుపు పచ్చగా మారి, వాడిపోవడం పంట సిద్ధమైనట్లు గుర్తు. దుంపలు నేల పైపైననే వుండటంవలన తొల్కి కలతో పీటిని త్రవ్వి తీయడం సులభం. ఎకరానికి 3 నుండి 6 టన్నులవరకూ దిగుబడి వస్తుంది. కూర్కాదుంపలను బాగా గాలితగిలే చల్లని ప్రదేశములో పరచి, పైన ఒక అంగుళం మందములో పరిశుభ్రమైన పొడి ఇసుకతో కప్పడం మంచిది.

ఇతర దుంపకూరల రుచికంటె కూర్కాదుంపలరుచి ఇంకా బాగుంటుంది. బంగాళా దుంపలలో వలెనే దీనిలో కూడా పోషక పదార్థాలు బాగా వున్నాయి. బంగాళా దుంపలలోవలె గాక దీనిలో బాగా ఇనుపలవణాలు వున్నాయి. దీనిని ఇతర దుంపకూరలవలెనే ఉడకబెట్టి కాని, కాల్చికాని, వేపిగాని తిన వచ్చును. పెండలము, చిలగడ దుంపలు, కందలో కంటె కూర్కా దుంపలో మాంసకృత్తు లెక్కువగా వున్నాయి. బంగాళాదుంప, కంద దుంపలోకంటె దీనిలో ఖనిజ పదార్థాలు ఎక్కువగా వున్నాయి. బంగాళా దుంపలకంటె చౌకగా లభించి వాటికి మించిన పౌష్టిక శక్తినిచ్చే కూర్కాను కేరళలో బీద ప్రజల బంగాళాదుంప అంటారు.

[ఐ. సి. ఎ. ఆర్.]

## మంచి తప్పు

( 7వ పేజీతరువాయి )

'నిజంగానే సార్. హాస్పిటలుకు వెళ్ళిన తర్వాత అదంతా మీరు ఆడిన నాటకం అని తెలిసి వళ్లుమండిపోయిందంటే నమ్మండి. దానికితోడు వానవల్ల అసలే చీదరగా ఉంది. వెంటనే టాక్సీ చేయించుకొని లాడ్జి కొచ్చి పడుకున్నాను. కాస్సేపటికి మా బాస్ ఫోను చేసేడు, 'నువ్వు చాలా అదృష్టవంతుడి వోయ్. నువ్వు ఆఫీసు వదిలేసిన కొంతసేపటికి మీ మెడ్డుమీద పిడుగు పడింది. పాపం బెనర్జీ, వడేకర్‌లు మాత్రం చనిపోయారు' అని నా కోపమంతా ఆ క్షణంలో ఎగిరిపోయింది మీకు నా కృతజ్ఞత ఎల్లా చెప్పుకోవాలో తెలియడం లేదు.'

వెంటనే శాస్త్రిగారు అందుకున్నారు, మీరు తప్పు చేసినా మంచిగానే పరిణమించిందండీ. మూసారా, ఆకలయి తినానికి చేసినా మంచిగానే పరిణమించిందండీ. మీరు ఆయన ప్రాణాల్ని కాపాడేరు. మంచివాళ్ళు తప్పు చేసినా, అది మంచిగానే మారుతుంది సార్.'

నా తల గిర్రున తిరిగి పోయింది.

నిజమే ? నే చేసింది ఒక మంచి తప్పే...?'

## ప్రకటన

నర్సారావుపేట డి॥ మునసబు కోర్టులో

**O. S. 148/65**

పొలినేని సుబ్బారావు - వాది

and

పొలినేని సుబ్బారావు వరపు రంగయ్య వగైరాలు - ప్రతివాదులు

1 వ ప్రతివాది పొలినేని సుబ్బారావువరపు రంగయ్య అనువారికి

యీ నెంబరున వాది మీమీద దావా దాఖలుచేయగా 1 వ ప్రతివాదికి S. S. నోటీసు నిమిత్తం ది 24-12-65 వ తేదీకి వాయిదా వేశినారు. ఆక్షేపణలు వున్నయడల తెలియపర్చుకొనవలెను.

(సం) కె. సూర్యనారాయణరెడ్డి
వాది త॥ అడ్వకేటు

## ప్రకటన

బందరు సబు కోర్టులో

**S. C. 205/65 E. P. 95/65**

దిమ్మిట భోగయ్య - వాది

and

కుంభం శ్రీరాములు - ప్రతివాది

ప్రతివాది తాలూకు దిగువ ఆస్తి యీ డిక్రీ బాకీ క్రింద 3-1-66 తారీఖున పై కోర్టులో వేలం వేయబడును. కృష్ణా డి॥ బందరు సబు రి॥ వారి యిల్కూరుద్రవరంలోని Rs. 85 I.A. య 14-60లో వుత్తరం య 1-0 పల్లం తూర్పు కుంభం పాండు భూమి, దక్షిణం కుంభం శ్రీరాములు తాలూకు యీ నెంబరులోని భూమి, ప॥ పై, వరలక్ష్మమ్మ వగైరాభూమి వు॥ చల్లపల్లి రోడ్డు యీ హద్దులమధ్య య 1-0 సర్కారు పాటు రు. 3000-00 మూడు వేలు లోబడవలసినది లేవు.

K. M. Ramayya
వాది అడ్వకేటు